RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -92 పేజీలు - 04 వెల - 04/- సోమవారం 13 జనవరి 2025

## మహా కుంభమేళాకు సర్వం సిద్ధం..

**45 రోజుల పాటు ఉత్సవం..**
**40 కోట్ల మంది వస్తారని అంచనా**
**భక్తుల కోసం అత్యవసర వైద్యం, ఇతర సదుపాయాలు**



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో మహా కుంభమేళాకు సర్వం సిద్ధమైంది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ ఉత్సవాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తోంది. కాగా, సోమవారం నుంచి 45 రోజుల పాటు మహా కుంభమేళా జరగనుంది.
పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే కుంభమేళాకు ఇప్పటికే సాధువులు, అఘోరాలు ప్రయాగ్ రాజ్ కు చేరుకున్నారు. కుంభమేళాకు దేశవిదేశాల నుంచి 40 కోట్ల మంది భక్తులు తరలివస్తారని యూపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. సామాన్యుల నుంచి దేశాధినేతలు కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేసింది.
కుంభమేళాకు తరలివచ్చే భక్తుల కోసం దేశం నలుమూలల నుంచి ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నారు. భక్తుల కోసం అత్యవసర వైద్యం, ఇతర సదుపాయాలు సమకూర్చారు.


## మన యువత సామర్థ్యాలతో కచ్చితంగా ఎదుగుతాం: ప్రధాని

ఆంధ్ర ప్రగతి జనవరి 12:
భారతీయ యువత శక్తిసామర్థ్యాలతో కచ్చితంగా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవిస్తుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. మనదేశం అగ్రరాజ్యంగా అభివృద్ధి చెందడం కష్టమని కొందరు అంటుంటారని.. కానీ అసాధ్యమైతే కాదని తేల్చిచెప్పారు. 'వికసిత్ భారత్' స్ఫూర్తితో ప్రతి అడుగు, విధానం, నిర్ణయం తీసుకుంటే.. భారత్‌ను ఎవరూ ఆపలేరని తెలిపారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని ఆదివారమిక్కడ నిర్వహించిన జాతీయ యువజనోత్సవంలో.. దేశం నలుమూలల నుంచీ వచ్చిన 'వికసిత్ భారత్ యువ నేతల చర్చ'ను ఆయన ప్రారంభించారు. ఏ దేశమైనా ముందుకు సాగడానికి భారీ లక్ష్యాలు పెట్టుకోవాలని, భారత్ ఇప్పుడదే చేస్తోందని ఈ సందర్భంగా అన్నారు. వివిధ రంగాల్లో నిర్దేశించుకున్న లక్ష్యాలను గడువు కంటే ముందే చేరుకుంటున్నామని చెప్పారు. "1930ల్లో దారుణ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడి అమెరికా అగ్రరాజ్యంగా మారింది. కనీస మౌలిక వసతులు కూడా లేని వెనుకబడిన దేశంగా ఉన్న సింగపూర్ ప్రఖ్యాత ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది. భారీ లక్ష్యాలను నిర్దేశించుకుని చిత్తశుద్ధితో వాటిని నెరవేర్చుకునేందుకు కృషిచేయాలని ఈ రెండు ఉదాహరణలు నొక్కిచెబుతున్నాయి. బహిరంగ మలవిసర్జన దేశంగా మారాం. కొవిడ్ వ్యాక్సిన్లు ఉత్పత్తి చేశాం. ప్రజలందరికీ అందించాం. వచ్చే దశాబ్దంలో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలని ఆశిస్తున్నాం. ఈ దిశగా పూర్తి అంకితభావంతో పనిచేస్తున్నాం. వచ్చే దశాబ్దంలో మన ఎకానమీ రూ.10 లక్షల కోట్లకు చేరుతుంది. 2047 వరకు ఈ పాతికేళ్లూ మన దేశానికి స్వర్ణయుగం (అమృతకాలం). మన యువత వికసిత్ భారత్ కల నెరవేరుస్తారని నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది' అని మోదీ తెలిపారు.




## పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా దావోస్‌కు ఏపీ సీఎం !

అమరావతి, ఆంధ్ర ప్రగతి జనవరి 12:
రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నేతృత్వంలో ప్రత్యేక బృందం దావోస్‌లో పర్యటించనుంది. ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో పాల్గొననుంది.
భాగంగా రాష్ట్రంలోని మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, సులువుగా అనుమతులు ఇవ్వడం, మానవ వనరుల లభ్యత వంటి వాటిని వివరించి, పెట్టుబడిదారులను రాష్ట్రానికి రప్పించేందుకు కృషి చేయనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని 8 మంది బృందంలో మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ముఖ్యమంత్రి చీఫ్ సెక్యూరిటీ అధికారి శ్రీనాథ్ బండారు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, ఐ అండ్ సీ శాఖ కార్యదర్శి డా. యువరాజ్, ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ సీఈవో సీఎం సాయికాంత్ వర్మ, కాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ దావోస్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.



## ఆరు నెలల్లో 3,750 కి.మీ రోడ్లు..

### 22,500 మినీ గోకులాల నిర్మాణం: పవన్ కల్యాణ్

అమరావతి, ఆంధ్ర ప్రగతి జనవరి 12: ఆరు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సీసీ రోడ్ల నిర్మాణంలో రికార్డులు సృష్టించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్యమైన మైలురాయి సాధించిందని పేర్కొన్నారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో రాష్ట్రం మొత్తం 1,800 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మిస్తే, తాము ఆరు నెలల్లోనే 3,750 కి.మీ. మేర సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లల్లో 268 మినీ గోకులాలు నిర్మిస్తే.. తాము 22,500 నిర్మించామని వెల్లడించారు. పీవీటీజీ ఇళ్ల కోసం గత జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.91 కోట్లు ఖర్చు చేస్తే, తాము ఆరు నెలల్లోనే రూ.750 కోట్లు ఖర్చు చేశామని వివరించారు.



## ఇంటింటికీ పైపులైన్ గ్యాస్

- విదేశాలకూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తుల ఎగుమతులు
- ప్రతి ఇంటికీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందించాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



ఆంధ్ర ప్రగతి జనవరి 12:
తిరుచానూరులో ఇంటింటికి పైపులైన్ ద్వారా గ్యాస్ పంపిణీ పథకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. పలువురు న్యాచురల్ గ్యాస్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం ఓ వినియోగదారుని ఇంట్లో చంద్రబాబు స్టవ్ వెలిగించి టీ తయారు చేశారు. పైప్‌లైన్ గ్యాస్, సిలిండర్ గ్యాస్ మధ్య వ్యత్యాసం గురించి వినియోగదారుడిని అడిగి తెలుసుకున్నారు.
అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ%ౌ% 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. గతంలో గ్యాస్ ఉచితంగా అందించిన ఘనత టీడీపీదే అని అన్నారు. "నాడు దీపం 1 ద్వారా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చాం. నేడు దీపం 2 ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి.. 24 గంటలు గ్యాస్ సరఫరా చేసేందుకు నేరుగా పైపులైన్ ద్వారా న్యాచురల్ గ్యాస్ సరఫరా ప్రారంభించాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రతి ఇంటికి గ్యాస్ సరఫరా చేసేందుకు ఐదు కంపెనీలను సంప్రదించామని సీఎం చంద్రబాబు తెలిపారు. పైపులైన్ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన గ్యాస్ అందిస్తామన్నారు. ఇంటింటికి గ్యాస్ సరఫరాకు 2014-19 మధ్య ప్రణాళికలు రూపొందించామన్నారు. దాదాపు 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఆంధ్రప్రదేశ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారనుందని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. గోదావరి బేసిన్‌లో 40 శాతం గ్యాస్ అందుబాటులో ఉందన్నారు. గ్రీన్ ఎనర్జీ వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని.. భవిష్యత్తులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతులు కూడా చేస్తామన్నారు.

## తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వ తీరు అత్యంత దుర్మార్గం

**ఇటీవల తిరుమలలో తొక్కిసలాట ఆరుగురు శ్రీవారి భక్తుల మృతి**
**తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన జగన్**



అమరావతి, ఆంధ్ర ప్రగతి జనవరి 12:
తొక్కిసలాట ఘటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన టీటీడీ చరిత్రలో ఎన్నడూలేని విధంగా తొలిసారిగా తొక్కిసలాట జరిగి ఆరుగురు మరణించారని, కానీ ఈ ఘటనకు బాధ్యులపై చర్యల విషయంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం తీరు అత్యంత దుర్మార్గంగా ఉందని విమర్శించారు. ఈ ఘటనలో చంద్రబాబు నిర్లక్ష్యం ఉందని... టీటీడీ కార్యకలాపాలు, వ్యవహారాలపై పూర్తి నియంత్రణ ఉన్న టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో, జిల్లా కలెక్టర్, ఎస్పీల నిర్లక్ష్యం ఉందని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు పోలీసులందరినీ తన కుప్పం పర్యటనలో పెట్టుకున్నారని ఆరోపించారు. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో, జిల్లా కలెక్టర్, ఎస్పీల నిర్లక్ష్యం ఉందని విచారణలో తేలినప్పటికీ, వారిని కూటమి ప్రభుత్వం విడిచిపెట్టిందంటే దానర్థం ఏమిటి.. ఈ ఘటనను చంద్రబాబు ప్రభుత్వం తేలిగ్గా తీసుకుందనే కదా అర్థం అని జగన్ ధ్వజమెత్తారు. సంబంధం లేని వారి సస్పెండ్ చేశారని, అరెస్ట్ చేసి జైల్లో పెట్టాల్సిన అధికారిని బదిలీతో సరిపెట్టారని, కొందరిపై అసలు చర్యలే లేవని విమర్శించారు. సీఎం ఈ ఘటనపై తూతూమంత్రంగా చర్యలు తీసుకుని అదే పెద్ద శిక్ష అన్నట్టుగా చిత్రీకరిస్తుంటే, మరోవైపు డిప్యూటీ సీఎం క్షమాపణ చెబితే చాలన్నట్టుగా వ్యవహరిస్తున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మహనీయుల, శాస్త్రవేత్తల సేవలు చిరస్మరణీయం

## -సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.

ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 12: జనవరి 12 న ప్రముఖ వైద్యుడు, శాస్త్రవేత్త శ్రీ యల్లా ప్రగడ సుబ్బారావు జయంతి మరియు శ్రీ స్వామి వివేకానంద జయంతుల సందర్భంగా
డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆద్వర్యం లో శాస్త్రవేత్త శ్రీ యల్లా ప్రగడ సుబ్బారావు జయంతి మరియు శ్రీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. వారిని స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. 1) శ్రీ యల్లాప్రగడ సుబ్బారావు జనవరి 12, 1895 జన్మించారు. మన భారత దేశానికి చెందిన వైద్య శాస్త్రజ్ఞులలో చాలా ప్రసిద్ధి చెందిన మహానుభావులు.క్షయ, బోదకాలు, టైఫాయిడ్, పాండురోగం మున్నగు వ్యాధులకు పూర్తిగా నిర్మూలింపగల మందులను కనుగొన్నాడు.



శ్రీ యల్లాప్రగడ సుబ్బారావు హార్వర్డ్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్ నుండి డిప్లొమా పొందిన తర్వాత, ఈయన లెదర్లీ ప్రయోగశాలలో చేరాడు. 1945లో ప్రపంచములోనే మొట్టమొదటి టెట్రాసైక్లిన్ యాంటీబయాటిక్ ను కనుగొన్నారు. కొత్తగా కనుగొనిన ఒక శిలీంధ్రము (ఫంగస్) నకు ఈయన గౌరవార్ధము సుబ్బారోమైసిస్ స్ప్లెండెన్స్ అని నామకరణము చేశారు. 1947లో అమెరికా పౌరసత్వమునకు అర్హత పొందినా సుబ్బారావు తన జీవితాంతము భారతీయ పౌరునిగానే మిగిలిపోయాడు. తన జీవితమును మొత్తము వైద్య శాస్త్ర పరిశోధనకు అంకితం చేశాడు.
విద్యార్థులు శాస్త్రవేత్తలని స్ఫూర్తిగా తీసుకుని పరిశోధనలు చేసి సమాజానికి సేవ చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.
2) శ్రీ స్వామీ వివేకానంద జనవరి 12 -1863 న జన్మించారు.ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక మహానుబావులు. స్వామి వివేకానంద ఎన్నో దివ్య ప్రబోధాలను అందించారు.మన భారతదేశం లో రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా మన భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం" గా1984 లో ప్రకటించింది. ఇలాంటి మహానుభావులను స్మరించుకుంటు వారి అడుగుజాడలల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# నారావారిపల్లె చేరుకున్న సీఎం చంద్రబాబు...

సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్వగ్రామం నారావారిపల్లె చేరుకున్నారు. చంద్రబాబు కుటుంబం ప్రతి ఏడాది సంక్రాంతి పండుగను సొంతూర్లోనే జరుపుకోవడం ఆనవాయతీగా వస్తోంది. నందమూరి బాలకృష్ణ కుటుంబం కూడా సంక్రాంతి వేడుకల కోసం నారావారిపల్లె వస్తుండడం తెలిసిందే.
కాగా, చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి, ఇతర బంధువులు నిన్న మధ్యాహ్నమే నారావారిపల్లె చేరుకున్నారు. మంత్రి నారా లోకేశ్, నారా బ్రాహ్మణి, దేవాన్ష్ నేటి సాయంత్రం నారావారిపల్లెకు విచ్చేశారు. కాగా, చంద్రబాబు నారవారిపల్లెలో మూడ్రోజుల పాటు గడపనున్నారు. ఇవాళ తన భారీ కాన్వాయ్ తో గ్రామంలోకి ఎంట్రీ ఇచ్చిన సీఎం చంద్రబాబు గ్రామస్తుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పలువురు గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ తన నివాసానికి వెళ్లారు. చంద్రబాబు రాకతో ఊరంతా ఫ్లెక్సీలు, బ్యానర్ల మయం అయింది. చంద్రబాబు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. రోడ్లు, సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

# 2018లోనే ప్రాజెక్టు పెట్టేందుకు ఎంవోయూ కుదిరింది

## .. గ్రీన్ కో ప్రాజెక్టు విషయంలో వైసీపీ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టింది.. మంత్రి టీజీ భరత్



కర్నూల్ ఆంధ్ర ప్రగతి జనవరి 12:
కర్నూల్ జిల్లాలోని ఓర్వకల్లు మండలం పిన్నాపురం దగ్గర నిర్మించిన గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు దేశానికే తలమానికమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన ద్వారా వివరాలు తెలిపారు. ఈ ప్రాజెక్టును 2014లో తమ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకున్న ముందు చూపుతో రాష్ట్రానికి తీసుకువచ్చారని తెలిపారు. 2018లో గ్రీన్ కో ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్.. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుందన్నారు. సీఎం చంద్రబాబు విజన్ కు ఈ ప్రాజెక్టు ఒక నిదర్శనం అన్నారు.అయితే ఇప్పుడు కొందరు వ్యక్తులు ఈ ప్రాజెక్టు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విజన్ అని చెప్పడం తనకు ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. నిజం చెప్పాలంటే గత వైసీపీ గవర్నమెంట్ ఈ ప్రాజెక్టు విషయంలో ఎన్నో ఇబ్బందులు సృష్టించిందన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన పలు అనుమతులు ఇచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం ఎంతో జాప్యం చేసిందన్నారు. గ్రీన్ కో ప్రాజెక్టును సరైన విధంగా ముందుకు తీసుకువెళ్లాలన్న ఆలోచన కూడా వైసీపీకి లేదన్నారు. ప్రజలందరికీ వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి టీజీ భరత్ అన్నారు. అప్పటి జీవో కాపీని చూస్తే విషయం అందరికీ తెలుస్తుందన్నారు. 2018లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే గ్రీన్ కో ప్రాజెక్టుకు అడుగులు పడ్డాయన్నారు.

# స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలి.

## -పూర్వవిద్యార్థుల ఆత్మీయ సభలో..

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 12:
నంద్యాల జిల్లా గడివేముల మండలం కొరటమద్ది గ్రామంలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో పూర్వవిద్యార్థులు అయిన డాక్టర్ డి. సుశీలమ్మ, డాక్టర్ వి. వి. నారాయణ రెడ్డి, శిరుపా వెంకటరెడ్డి, ఇ. తిరుపంరెడ్డి, కె. మనోహర్, డి. మనోహర్, వై.రామకృష్ణరెడ్డి,వై. వాసు దేవరెడ్డిలతో పాటు పూర్వవిద్యార్థుల ఆత్మీయ సభ ఆర్గనైజర్లు డి. వెంకటేశ్వర్లు, కె. సత్యంతో పాటు సహచరులు పాల్గొన్నారు.అలాగే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం లో శోబాదేవి,వరలక్ష్మి,శ్రవంతి, సరస్వతిలు పాల్గొన్నారు.
ఈ సందర్భ%శీ%గా జరిగిన సభలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అసాధ్యమైన పరిస్టితులను సైతం సుసాధ్యం చేయగల సత్తా యువతకు ఉందన్నారు.మన గ్రామ యువకులు ఉన్నతచదువులు చదివి గ్రామానికి మంచి పేరు తేవాలాన్నారు. మన గ్రామంలో చదివినఎంతో మంది ఉన్నతపదవుల్లో



వున్నారని, వారిని ఆదర్శనంగా తీసుకొని కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.ఉన్నత స్థాయి చదువులకు స్తోమత లేని వారు పూర్వవిద్యార్థుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ఆర్థికంగా సహకారం అందించడం జరుగుతుందన్నారు.గ్రామంలో వున్న యువత ఐఏఎస్, ఐపిఎస్ లు సాధించి రాష్ట్ర పునర్ని ర్మాణంలో పేదరిక నిర్మూలన, సమాజస్థాపనలో యువశక్తి భాగస్వామి కావాలని, ఇంటర్నెట్, ఏఐ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని అభివృద్ధి కోసం ఉపయోగించు కోవాలన్నారు.శ్రమ నీఆయుధం అయితే విజయం నీకుభానిస అవుతుందంటూ



అద్భుతమైన సందేశాన్ని యిచ్చిన స్వామివివేకానంద జయంతిని ఈరోజు జాతియయువజన దినోత్సవంగా జరుపుకుంటున్న యువతీ, యువకులఅందరికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం లో భాగంగా పూర్వ విద్యార్థులకు, వృద్దులకు,ఉన్నత ఉద్యోగులకు, సహచరులకు,అంగన్వాడీ, ఆశా, పారిశుధ్య, వీఆర్ఏలతో పాటు వివిధ శాఖలకు చెందిన రెండు వందల మందిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన కోలాట, చిన్నారుల నృతం అందరినీ ఆకట్టుకుంది.అనంతరం కొంత మంది వృద్ధులను మేళతాలాలతో వూరేంగింపుగా సాగనంపారు.

# దర్శనం టికెట్లు అమ్ముకుని బెంజి కారు : జేసీ ప్రభాకర్ రెడ్డి ఫైర్





ఆంధ్ర ప్రగతి జనవరి 12:
తిరుపతి తొక్కిసలాట ఘటనపై అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ముఖ్యంగా ఈ సంఘటనపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న మాజీ మంత్రి రోజాపై కూటమి నేతలు మండిపడుతున్నారు. శ్రీవారి దర్శనం టికెట్లు అమ్ముకుని రోజా బెంజి కారు కొనుగోలు చేశారంటూ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి ధ్వజమెత్తారు. తిరుపతి ఘటనపై ప్రభుత్వాన్ని కార్నర్ చేసేందుకు వైసీపీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. సంఘటన జరిగిన వెంటనే మాజీ సీఎం జగన్ తిరుపతి ఆస్పత్రిలో బాధితులను పరామర్శించారు. ఇక ఆ పార్టీ తరఫున అధికార ప్రతినిధి ఆర్కే రోజా నిత్యం ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యత వహించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమెపై జేసీ ప్రభాకర్ రెడ్డి ఓ రేంజులో ఫైర్ అయ్యారు. ఆదివారం తాడిపత్రిలో మీడియాతో మాట్లాడిన జేసీ ప్రభాకర్ రెడ్డి మాజీ మంత్రి రోజాను టార్గెట్ చేశారు. రోజా మంత్రిగా ఉండగా తిరుమల దర్శనాలకు వందల మందిని వెంట తీసుకుని వెళ్లి వారి నుంచి వేలాది రూపాయలు దండుకునేవారని ఆరోపించారు. అంతేకాకుండా శ్రీవారి దర్శనం టికెట్లు అమ్ముకుని ఆ డబ్బుతో బెంజి కారు కొనుగోలు చేసిందని విమర్శలు గుప్పించారు. అనంతపురంలో రోజాపై చెక్ బౌన్స్ కేసులు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. తిరుపతి తొక్కిసలాట ఘటనపై మాట్లాడే ముందు రోజా వాస్తవాలు గమనించాలని కోరారు. మాజా మంత్రి రోజా తన నోటిని అదుపులో పెట్టుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మరోవైపు చంద్రబాబు హయాంలో జరిగిన ప్రమాదాలపై వైసీపీ విమర్శలు గుప్పించడాన్ని తప్పుబట్టిన జేసీ.. వైసీపీ అధికారంలో ఉండగా, జరిగిన ప్రమాదాలపై ఓ ఫ్లెక్సీ ప్రింట్ చేసి ప్రదర్శించారు. ఆ ఫ్లెక్సీలో వైసీపీ హయాంలో జరిగిన ప్రమాదాలు, చోటుచేసుకున్న నష్టం వివరించారు.

# పవన్ పోటీ స్టేట్మెంట్స్... అలెర్ట్ కావాల్సిందేనా ?

అమరావతి, ఆంధ్ర ప్రగతి జనవరి 12:
ఏపీలో ఈసారి చంద్రబాబు ప్రభుత్వం అని ఎవరూ అనడం లేదు. ఆ మాటకు వస్తే ఎన్డీయే ప్రభుత్వం అని బాబు పదే పదే చెబుతున్నారు. దాని వెనక ఆయన మార్క్ వ్యూహాలు ఉన్నాయి. మరి ఆ వ్యూహాలతో పాటు ఇబ్బందులూ ఉన్నాయి. కూటమి అంటే మూడు పార్టీల కలయిక. మూడు పార్టీల అధినాయకత్వాలు వేరు. వారంతా టీడీపీ కూటమి అధినేత ప్రభుత్వ సారది బాబు మాటలు వింటారా అంటే సంకీర్ణ ధర్మం అయితే పాటించాల్సి ఉంటుంది. మూడు కాదు పాతిక పార్టీలు కలసిన ప్రభుత్వాన్ని ఒకనాడు ఢిల్లీలో వాజ్ పేయ్ ప్రధానిగా నాయకత్వం వహించి నడిపారు. ఆనాడు కూడా ఏ ఒక్క పార్టీ స్వతంత్రించి ప్రధానికి భిన్నంగా విధాన ప్రకటన అయితే చేయలేదు. ఇక కేంద్రంలో ఈసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం మరో రెండు పార్టీల బలం మీద ఆధారపడి పాలన చేస్తోంది. అయినా మోడీ పాలనలో ఏ మిత్ర పక్షమూ జోక్యం చేసుకోవడం లేదు, ఎవరూ కూడా సాహసించి సలహాలు అయితే ఇవ్వడంలేదు. కానీ ఏపీలో మాత్రం భిన్నమైన పరిస్థితులు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ శ్రేయోభిలాషి అయిన అనుకూల మీడియా అంటోంది. ముఖ్యమంత్రికి పోటీగా ఉప ముఖ్యమంత్రి కూడా విధానపరమైన ప్రకటనలు చేస్తున్నారని దాంతో అధికారులు ఎవరి మాట వినాలో తెలియక గందరగోళం పడుతున్నారు అని అనుకూల మీడియా ఎత్తి చూపుతోంది. లేటెస్ట్ గా చూస్తే తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఎపిసోడ్ లో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు అక్కడికి వెళ్ళి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడ బాధితులను కలసి ఓదార్చారు. అనంతరం టీటీడీ భవనంలో జరిగిన సంఘటన మీద సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో



మాట్లాడారు. బాధ్యులైన వారిపై చర్యలు ఉంటాయని విచారణ కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. అయితే సీఎం హోదాలో బాబు ఇచ్చిన ప్రకటనకు భిన్నంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వేరేగా ప్రకటనలు ఇచ్చారు. అసలు ఆయన వేరేగా పర్యటన చేశారు. వేరేగా మీడియా మీటింగ్ పెట్టారు. అలాగే బాధ్యులుగా టీటీడీ చైర్మన్, ఈవో జేఈవో లను ముందు పెట్టారు. ఇలా బాబు ఒకటి చెబితే పవన్ మరొకటి చెప్పారు. దీంతోనే చర్చ మొదలైంది. దానికే అనుకూల మీడియా పట్టుకుంది. నిజానికి ఉప ముఖ్యమంత్రి అని అంటున్నా రాజ్యాంగంలో ఉప ముఖ్యమంత్రి అన్నది లేదని ప్రత్యేక అధికారాలు అంతకంటే లేవని కూడా అంటోంది. పవన్ సైతం ఒక మంత్రి మాత్రమే అని పేర్కొంది. ముఖ్యమంత్రి వెంట మంత్రులు అంతా వెళ్ళారని పవన్ జనసేన అధినేత హోదాలో ప్రత్యేకంగా బాధితులను పరామర్శ చేయవచ్చునని కానీ అదే సమయంలో ఆయన విధాన పరమైన ప్రకటనలు చేయడమ ఎందుకు అన్నట్లుగా ప్రశ్నించింది. .. ఇది సంకీర్ణ ధర్మానికి ఇబ్బంది అవుతుందని కూడా పేర్కొంది. కూటమి ఐక్యంగా ఉండాలీ అంటే ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఇద్దరూ చర్చించుకుని ఒకే మాట మీద ఉండాలని సూచించింది. ఈ విషయంలో పవన్ కొంత స్వతంత్రించి మాట్లాడుతున్న తీరు వల్ల ఫ్యూచర్ లో సమస్యలు వస్తాయని అంతిమంగా అది రాష్ట్రానికి నష్టం చేకూరుస్తుందని కూడా పేర్కొంది. మొత్తానికి చూస్తే పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్టేట్మెంట్స్ మీదనే అనుకూల మీడియా అలెర్ట్ చేసింది. నిజానికి అనుకూల మీడియా చెప్పినది అందరికీ తెలిసిందే. రాజ్యాంగం ప్రకారం ఉప ప్రధాని ఉప ముఖ్యమంత్రులు అని ఉండరు మంత్రిగానే వారు ప్రమాణం చేస్తారు. ఇక ప్రధాని ముఖ్యమంత్రి కే విశేష అధికారాలు ఉంటాయి. వారే కీలక ప్రకటనలు చేస్తారు. విధానపరమైన నిర్ణయాలను వారే తీసుకుంటారు. పవన్ మిత్ర పక్షంగా ఉన్నారు. ఆయన ఏమైనా ప్రభుత్వ లోపాలను చెప్పాలీ అంటే నాలుగు గోడల మధ్యనే వివరించవచ్చు అన్న సూచనలు వస్తున్నాయి. కానీ పవన్ మాత్రం గతంలో హోం మంత్రిని విమర్శించిన సందర్భంలో కానీ ఇపుడు తిరుపతి తొక్కిసలాట ఘటన కానీ ఈ మధ్యలో కాకినాడ సీజ్ ది షిప్ ఉదంతాల్లో కానీ కొంత స్వేచ్ఛగానే వ్యవహరిస్తున్నారు. అయితే ఇవన్నీ కూటమి ప్రభుత్వం మీదనే ప్రభావం చూపిస్తాయన్నట్లుగా టీడీపీ అనుకూల మీడియా రాసుకొచ్చింది. మొత్తానికి ఒక విలువైన సూచనను కూటమి పెద్దలకు ఇస్తున్నట్లుగా ఇదంతా ఉంది. మరి దీని మీద ఎవరు ఎలా రెస్పాండ్ అవుతారో చూడాల్సి ఉంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సోమవారం 13 జనవరి 2025

## సత్ ప్రవర్తన కలిగి సమాజంలో మంచి పౌరులుగా జీవనం సాగించాలి.


### -నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 12: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి చెప్పి మంచి పౌరులుగా జీవించాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## వీధి వీధినా సంక్రాంతి వెలుగులు.

### కోటపాడు లో 13 ఎల్ ఈ డి లైట్లు ఏర్పాటు.



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జనవరి 12:
మండల పరిధిలోని కోటపాడు గ్రామపంచాయతీలో వీధి వీధినా సంక్రాంతి పండుగ సందర్భంగా వెలుగులు విరజిమ్ముతున్నట్లు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు గ్రామపంచాయతీ సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప వైసీపీ సీనియర్ నేత వంకదార పెద్ద సుబ్బు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాన కూడళ్లలోని విద్యుత్ స్తంభాలకు సుమారు 13 కు పైగా ఎల్ఈడి విద్యుత్ బల్బులు మరమ్మతులకు గురికాగా వాటి స్థానంలో నూతన బల్బులు ఏర్పాటు చేసి సంక్రాంతి శుభ సందర్భంగా ప్రతి వీధిలో ఎల్ఈడి వెలుగులు విరజి మేళ చర్యలు తీసుకున్నారని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. యువకులు ఉత్సాహవంతులు అయినటువంటి గ్రామపంచాయతీ సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప వంకదార సుబ్బా సత్యనారాయణ గ్రామ అభివృద్ధి గ్రామ ప్రజల శ్రేయస్సు మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నారని గ్రామస్తులు కొనియాడారు. సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా సర్పంచ్ కు మరియు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలోని ప్రతి వీధిలో చివరి గడప వరకు గ్రామపంచాయతీ పరిధిలోని వీధిలైట్ల ద్వారా వెలుగులు విరజిమ్మేలా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూ గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప మరియు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ మనోహర్. మరియు వంకదార పెద్ద సుబ్బు సత్యనారాయణ కృషి చేస్తున్నారని తెలియజేశారు.

## దౌలత్ ఖాన్ మృతి పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:
నంద్యాల పట్టణానికి మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన మున్సిపల్ అధికారులను కఠిన చర్యలు చేపట్టాలని ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.
నంద్యాల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ వచ్చినప్పుడు నుండి అవినీతికి అంతులేకుండా పోయిందని గతంలో కొంతమందిని మున్సిపల్ సిబ్బందిని సస్పెండ్ చేసిన మార్పు రాకపోవడం విచారకరమని మా నంద్యాల చెందిన మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ తన సంబంధించిన ఇంటి కి పన్ను వేయాలని కొద్ది నెలలుగా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగినా గాని మున్సిపల్ అధికారులకు కనికరం లేక నిర్లక్ష్యంగా వ్యవహరించి అవమాన పరచడంతో మనస్థాపనతో గుండె ఆగి చనిపోవడం బాధాకరమని ఆయన మృతికి ఇన్సాఫ్ కమిటీ సంతాపం వ్యక్తం చేస్తూ ఇందుకు బాధ్యులైన మున్సిపల్ సిబ్బందిని కమిషన్ సస్పెండ్ చేయాలని మున్సిపల్ అధికారులపై దాడులు చేయడం సమంజసం కాకపోయినా ఒంగోలుకు చెందిన వ్యాపారి మున్సిపల్ కమిషనర్ పై దాడి చేయడం అంటే ఇతని ప్రవర్తన పై అతనికి ఎంత విసిగి చెందారో ఇప్పుడు దౌలత్ ఖాన్ మృతి అందుకు నిదర్శనమని వెంటనే జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ దౌలత్ ఖాన్ మృతి పట్ల సమగ్ర విచారణఅందుకు బాధ్యులైన వారిపై కఠించాలని చేపట్టాలని లేనిపక్షంలో.ఇన్సాఫ్ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించ వస్తుందని పై నాయకులు హెచ్చరించారు.

## జిల్లా ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు.

### -జిల్లా మంత్రులు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు.






ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 12:సూర్య భగవానుడు దక్షిణయాన నిష్క్రమణతో.. మకరరాశి సంక్రమణంతో ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది.. ఇదే మకర సంక్రాంతి... ఈ నెల 13,14,15 తేదీలలో భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ లు ఆదివారం ఒక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు ప్రజలందరూ మకర సంక్రాంతి పర్వదినాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.రంగురంగుల ముగ్గుల హరివిల్లులు.. మధ్యలో అందమైన గొబ్బెమ్మలు.. హరిదాసుల పాటలు.. గంగిరెద్దుల ఆటలు.. భోగి పళ్ళు.. కొత్త అల్లుళ్లతో మన లోగిళ్ళలో సరికొత్త కాంతులు నింపే తెలుగింటి సంప్రదాయ పండుగ సంక్రాంతి... ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో నిత్య నూతన వెలుగులు నింపి, ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, చిరునవ్వులతో, సిరి సంపదలతో ప్రజలంతా కలకాలం తులతుగాలని మనస్ఫూర్తిగా వారు ఆకాంక్షించారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానందుడు..!

**-వివేకానంద ఆశయ సాధన దిశగా యువత కృషి చేయాలి. -నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12: భారతీయ సంస్కృతిని, హైందవ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానంద నేటి యువతకు స్ఫూర్తిదాయకుడని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల స్థానిక కల్పనా సెంటర్ నందు గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలదండ వేసి 162 వ జయంతి ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ యువతే నవసమాజ నిర్మాతలని, దేశ భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉన్నాయని , దేశ భవిష్యత్తు యువత ఆలోచనలు, నడవడికతో ముడిపడి ఉన్నాయన్నారు . అవినీతి రహిత సమాజ స్థాపన యువత చేతుల్లోనే ఉందని ప్రపంచ చరిత్రలో అత్యంత గొప్ప సాధువు తత్వవేత్త స్వామి వివేకనందని కొనియాడారు' 1893లో అమెరికా దేశం చికాగోలోని ప్రపంచ మత పెద్దల సదస్సులో ఆయన ప్రసంగం ద్వారా ప్రపంచమే ఆశ్చర్యపోయేలా చారిత్రాత్మక సందేశం ఇచ్చారన్నారు. స్వామి వివేకానంద గొప్ప మానవతావాదిగా హైందవ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసే మహోన్నత వ్యక్తిగా ఆయన కొనియాడారు. స్వామి వివేకానందుని బోధనలు నైతిక విలువలను పెంచి మనోబలాన్ని, బుద్ధిని వికసింపజేసి స్వ శక్తిపై నమ్మకం పెంచే విద్య దేశానికి ఎంతో ఆవస్యకమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివేకనందున ఆలోచనలు బోధనలు దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో తీసుకు వెళ్తున్నారని భారతదేశం వివేకానందుని బోధనలను యువత ముందు తీసుకెళ్లడంలో శతశాతం విజయవంతం అవుతున్నారని అన్నారు. స్వామి వివేకానందుని బోధనలు చదివితే ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవం పెంపొందుతుందన్నారు . యువత చిన్న చిన్న సమస్యలకి మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యల బారిన పడుతున్నారని, వారిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ , మంజుల సుబ్బరాయుడు , గుద్దేటి వెంకటేశ్వర్లు , జెపి , బ్యాంకు తిమ్మయ్య , మారుతి ప్రసాద్ సంపంగి రామకృష్ణ , సంపంగి జయకృష్ణ , మంజుల సుధాకర్ వాసు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నియోజకవర్గం, సున్నిపెంటలో సంక్రాతి ముగ్గుల పోటీలు.

**-సున్నిపెంటలో ముగ్గులు పోటీలు ప్రారంభించిన నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు.**

**-ముఖ్య అతిదులుగా పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్.**





ఆంధ్రప్రదేశ్ సున్నిపెంట జనవరి 12:
సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం, సున్నిపెంట మండల కేంద్రంలో ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించిన నేతలు.
సంక్రాంతి పండగ సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం సున్నిపెంట మండల ఏఐవైఎఫ్ సమితి ఆధ్వర్యంలో సున్నిపెంట మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలను ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ సున్నిపెంట మండల అధ్యక్షులు మల్లేష్ అధ్యక్షతన జరిగింది.ముగ్గుల పోటీ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, సున్నిపెంట మండల కార్యదర్శి మహేష్, మండల నాయకులు శరత్, నవీన్, శివ, కృష్ణ, సాయి, దానియేలు సైదులు, మరియు భగత్ సింగ్ కాలనీ మహిళలు, యువతులు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు.

## బాల అకాడమీ లోఘనంగా వివేకానంద జయంతి వేడుకలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:
బాల అకాడమీ విద్యా సంస్థలో వివేకానంద జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించిన వివేకానంద అధ్యయన కేంద్రంతన సందేశంతో ప్రపంచాన్నే జాగృత పరచిన మహనీయుడు వివేకానందుడు ఆయన 162 వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం అత్యంత సందేశాత్మకంగా స్ఫూర్తి ధాయకంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల అకాడమీ కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మరియు ముఖ్య అతిథులుగా ప్రముఖ ఈఎన్టి సర్జన్ డాక్టర్. మహేశ్వర రెడ్డి, గెలివి. శ్రీకాంత్, ఆర్. ఎస్. ఎస్. రామ్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, పడకండ్ల. సుబ్రమణ్య%శీ%, దండె దస్తగిరి, కొప్పుల. ప్రసాద్, పి. ప్రశాంత్, రామకృష్ణ పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వివేకానందుడి జీవిత విశేషాలను తెలుపుతూ చికాగో పర్యటనలో వివేకానందుడి ప్రసంగం ప్రపంచాదేశాలని ఎలా ఆకర్శించిందో వివరించారు. వివేకానందుడి జీవితం అందరికి ఆదర్శం అని ఆయన జీవితంలో జరిగిన సంఘటనలు ద్వారా విద్యార్థులకు స్ఫూర్తిని కలుగజేసారు.
గెలివి.శ్రీకాంత్ మాట్లాడుతూ.. అలోచన ఆచరణగా కొనసాగితే విజయం సాధించవచ్చని, మనం చెప్పే మాటలు, పనులు అమలో పెట్టాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. రామ్ ప్రసాద్ మాట్లాడుతూ వివేకానందుడి జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమని, దేశ ప్రగతిలో భాగంగా ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతగా ఏదో ఒక మంచి పని చేయాలని అందుకు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ వాడకాన్ని తొలగించాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ సందర్భంలో ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ.. అత్యంత విలువైన, ప్రభావంతమైన ఆర్థిక వ్యవస్థ కల్గిన దేశంగా భారతదేశం ప్రపంచంలోనే మూడవ స్థానంలో నిలిచిందనిబీ కర్తవ్య నిర్వహణలో విద్యార్థులు యందు నిలవాలని సందేశం ఇచ్చారు విద్యార్థులకు వివేకానందుని జీవిత చరిత్ర పుస్తకాలను అందించారు.

## మన నంద్యాలలో ప్రారంభమైన

# అల్-ముకబ్బిర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ..!





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:
నంద్యాల పట్టణం లోని కరెంట్ ఆఫీస్ ఎదురుగా, ఆనంద నిలయం కాంప్లెక్స్, బి-బ్లాక్ షాప్ నం.4, నందు "అల్-ముకబ్బిర్" హజ్, ఉమ్రహ్, టూర్స్ అండ్ ట్రావెల్స్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాఫీజ్ అంజద్ భాషా సిద్ధికి సదర్ మజిలీ సుల్ ఉలామా, ఉల్ ఇమాం నంద్యాల, హజరత్ మౌలానా మహబూబ్ బాషా (రషాది), హాఫీజ్ అబ్దుల్ హాది, హాఫీజ్ అబ్దుల్ సలాం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్-ముకబ్బిర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు హజ్, ఉమ్రహ్ వెళ్ళు ప్రయాణికులకు మన నందాల నుంచే టికెట్ బుక్ చేసుకునే సదుపాయాన్ని కల్పించడం, మరియు సాధారణ ప్రజలకు అందుబాటు ధరలకే ఇవ్వడం ఉన్న చాలా సంతోషంగా ఉందన్నారు. తెలియని వ్యక్తుల ద్వారా టికెట్ బుక్ చేసుకుని ఇబ్బందులు పడవద్దని, అల్-ముకబ్బిర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ వారి వద్ద టికెట్ బుక్ చేసుకుని సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని కోరారు. పట్టణ ప్రజలందరూ ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఓలామా, ఆలీమ్ లు, మత గురువులు, హాఫీజ్ లు, 4వ వార్డు కౌన్సిలర్ తబ్రేజ్, 3వ వార్డు కౌన్సిలర్ సమ్మద్ లు పాల్గొన్నారు. వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు హాఫీజ్ అబ్దుల్ రజాక్ : 9985880771, 9440988074, 9441750044

# కోడిపందాలు, పేకాట మరియు జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు -సర్కిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం జనవరి 12:
సిరివెళ్ల సర్కిల్ పరిధిలోని రుద్రవరం , సిరివెళ్ల మండలాల లో సంక్రాంతి పండగను పురస్కరించుకొని, గ్రామాలు, గ్రామ శివార్లు మరియు ఇతర ప్రాంతాలలో కోడి పందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని, ఎవరైన ఈ క్రియాకలాపాలకు పాల్పడిన, ప్రోత్సహించినా లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు తోడ్పడిన, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వంశీధర్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూసంక్రాంతి పండగ సాంప్రదాయాలకు ప్రతీక. దాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలి. కానీ కోడి పందేలు, జూదాలు వంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సమాజాన్ని దెబ్బతీయడం మాత్రమే కాదు, ఎన్నో కుటుంబాల జీవితాలను నాశనం చేస్తాయి. మన యువత ఈ అసాంఘిక చర్యలకు దూరంగా




ఉండాలి" అని పేర్కొన్నారు.జూదాలు యువతను ఒడిదుడుకులకు గురిచేస్తాయి. కొందరు యువకులు జూదాలకు బానిసలై కోర్టు కేసుల్లో ఇరుక్కొని తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఉద్యోగాల కోసం, పాస్పోర్టు కోసం దరఖాస్తు చేసే సమయంలో కేసులు అడ్డంకిగా మారతాయి. అలాంటి పరిస్థితుల్లో యువత జీవితాలు అధోగతికి వెళ్లే ప్రమాదం ఉంది" అని తెలిపారు.ఇటువంటి అసాంఘిక చర్యలను పూర్తిగా నివారించేందుకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా గట్టి చర్యలు చేపడుతున్నారని, ఎక్కడైన కోడి పందేలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వవచ్చని, లేదా రుద్రవరం పోలీసు స్టేషన్ %ూ×% సెల్ నెంబర్ 9121101171, సిరివెళ్ల పోలీస్ స్టేషన్ %ూ×% సెల్ నెంబర్ 9121101170 కు గానీ, సిరివెళ్ల సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ సెల్ నెంబర్ 9121101169 కు గానీ ఫోన్ ద్వారా గానీ వాట్సాప్ ద్వారా గాని సమాచారాన్ని పంపించవచ్చని తెలిపారు.
సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. మీ సహకారం మాత్రమే శాంతియుతమైన సమాజ నిర్మాణానికి పునాది అన్నారు.

# జాతీయ యువజన ఉత్సవాలలో దేశ భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ

**-ఘనంగా స్వామి వివేకానంద జయంతి.**

**-రచయిత నారాయణరెడ్డి, గాయకులు పవన పుత్రా రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి లను సత్కరించిన కళారాధన.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:
స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని నిర్వహించే జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో కళారాధన సాంస్కృతిక సంస్థ, ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల, రోటరీ క్లబ్ సంయుక్త నిర్వహణలో శ్రీకృష్ణ ఆధ్యాత్మిక ఛానల్ రూపొందించిన శృతి సాగరం దేశభక్తి గీతాల ఆడియో ఆల్బమ్ ఆవిష్కరించారు.
కళారాధన అధ్యక్షులు, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, మాతృభాష పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. జి .రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.రవికృష్ణ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వైవిఎస్ నారాయణరెడ్డి రచించిన ఈ గీతాలను, తమ అంధత్వం అధిగమించి ప్రభుత్వ ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న పవన పుత్రారెడ్డి,



వెంకటేశ్వర రెడ్డి పాటలకు సంగీత దర్శకత్వం వహించి గానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నారాయణరెడ్డి స్ఫూర్తిదాయకమైన చక్కటి దేశభక్తి గీతాలను రచించారని వాటికి పవన పుత్రా రెడ్డి చక్కటి బాణీలు కూర్చి వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి శ్రోతలను అలరించేలా గానం చేశారని, ఆ ఆడియో ఆల్బమ్ ఆవిష్కరణ వివేకానంద జయంతి రోజున, అంధుల లిపి రూపకర్త లూయి బ్రెయిలీ జయంతి వారోత్సవాలలో భాగంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రచయిత నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశభక్తి, ఆధ్యాత్మిక గీతాలను రచించి సామాజిక చైతన్యానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.
ఆడియో ఆవిష్కరణ తర్వాత రచయిత నారాయణరెడ్డి, గాయకులు పవన పుత్రారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డిలను కళారాధన సాంస్కృతిక సంస్థ తరపున ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో అన్నెం శ్రీనివాసరెడ్డి, శాంతినికేతన్ విద్యాసంస్థల గౌరవ సలహాదారు, క్రీడాభారతి జిల్లా అధ్యక్షులు సుధాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, రోటరీ క్లబ్ ప్రతినిధి మామిడి మధుసూదన్, కార్యదర్శి కామిని బాలకృష్ణ, స్పందన అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ కార్యదర్శి గుర్రప్ప, తెలుగు అధ్యాపకులు నీలం వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా, కొప్పుల ప్రసాద్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు పాల్గొన్నారు.

# శ్రీ వివేకానంద జయంతి వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:
నంద్యాల పట్టణమునందు కల్పనా సెంటర్లో ఏర్పాటుచేసిన శ్రీ వివేకానంద స్వామి విగ్రహానికి ప్రముఖ డాక్టర్ మధుసూదన్ రావు మరియు విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి విగ్రహ దాత, శాంతినికేతన్ సుధాకర్, నిమ్మకాయలు సుధాకర్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ నంద్యాల జిల్లా చలం బాబు ప్రముఖులు ఈ యొక్క కార్యక్రమానికి శ్రీ వివేకానంద స్వామి మెడలో పూల దండలతో స్వామివారికి మెడలో సమర్పించి, పాదములపై పుష్పాలు సమర్పించి - జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నంద్యాల పట్టణ వాసులు మరియు క్రీడాభారతి సిబ్బంది గణేష్ ఉత్సవ సమితి సభ్యులు అందరూ కూడా ఈ యొక్క కార్యక్రమానికి హాజరై అంగరంగ వైభవంగా స్వామివారి యొక్క జయంతి జరుపుకొనటం జరిగినది. ప్రతి సంవత్సరం జనవరి 12వ తారీఖున ఈ యొక్క జన్మదిన వేడుకలు యావత్ ప్రపంచం అంతటా కూడా ఈ యొక్క వేడుకలు జరుగును. ఈ యొక్క కార్యక్రమంలో అల్పాహారము మరియు భోజనం వసతి ఏర్పాటు



చేయడం కూడా జరిగింది. డాక్టర్ మధుసూదన్ చక్కటి ఉపన్యాసం ద్వారా వివేకానందుని యొక్క పుట్టుక ఆయన భారతదేశం పట్ల తపన చికాగో నగరంలో జరిగిన సన్నివేశాలు వివరించడం జరిగినది. శ్రీవివేకానందుడు అసువులు బాపకుంటే ప్రపంచంలో భారత దేశమే ఒక గొప్ప స్థాయిలో ఉండునని ఆయన కొనియాడారు. వివేకానందుడు ఒక గొప్ప శక్తి అని ఆయన ప్రసంగంలో చక్కటి సూచనలతో
యువతను ఉత్తేజపరిచారు. అలాగే శాంతినికేతన్ కరస్పాండెంట్ సుధాకర్, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత చక్కటి ప్రసంగం ద్వారా యువతకు చక్కటి సందేశాన్ని అందించారు. ఈ యొక్క కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వారు మరియు నంద్యాల ఆర్డీవో గారు చక్కటి ప్రసంగం ద్వారా దేశానికి ఒక మార్గదర్శనీయుడు అలాంటి మహనీయుని ఉత్సవాలు మన నంద్యాలలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన కొనియాడారు. ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ వారు చక్కటి సందేశాన్ని అక్కడ ఉండేటువంటి ప్రజలకు అందరికీ కూడా కొన్ని మార్గదర్శకాలు వివేకానందుని అందరు కూడా ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ప్రసంగించారు.

# నంద్యాల జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు.

**-నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా. -కుటుంబ సభ్యులతో మరియు బంధుమిత్రులతో సంతోషంగా పండుగ జరుపుకోవాలి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 12:
సంక్రాంతి పండుగ పురస్కరించుకుని నంద్యాల జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా సోదరులకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగ జిల్లా ప్రజలందరి జీవితాలలో నూతన కాంతులు, సంతోషాలు నింపాలని,తెలుగు



సంస్కృతి సంప్రదాయాల మేలవింపుతో కుటుంబసభ్యులు, బంధుమిత్రులు సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికి వెళ్లకుండా భోగి, మకరసంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆకాంక్షించారు.

# రిటైర్ ఆర్మీ జవాన్ దౌలత్ ఖాన్ మృతికి కారణమైన మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పై చర్య చూసుకోవాలి. -ఎస్ డి పి ఐ

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:
నంద్యాల పట్టణంలోని 6 వార్డు నందు నివాసం ఉంటున్న రిటైర్ ఆర్మీ జవాన్ దౌలత్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించి ,వారికి అండగా ఉంటామని తెలిపిన ఎస్ డి పి ఐ నాయకులు. దౌలత్ ఖాన్ తన ఇంటి పన్ను మినహాయింపు విషయంలో మున్సిపాలిటీ నందు అర్జీ వేయడం జరిగింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అర్జీ పై చర్చించి అప్రూవ్ ఇవ్వడం జరిగినది. ఈ అప్రూవ్ డాక్యుమెంట్ను వారికి అందజేయకుండా మధ్యలోని జూనియర్ అసిస్టెంట్ అయిన యుగంధర్ మరియు సీనియర్ అసిస్టెంట్ అయిన జిలాన్ వారి దగ్గరే ఉంచుకుని వారిని మున్సిపాలిటీ చుట్టూ తిప్పుకోవడం జరిగింది. ఈతంగంలోనే నిన్న శు క్రవారం నాడు దౌలత్ ఖాన్ మరియు వారి కూతురు మున్సిపాలిటీకి వెళ్లి తమ టాక్స్ మినహాయింపు డాక్యుమెంట్ను వీరికి అడగడం జరిగింది వీరు వారిద్దరితో అమర్యాదకపూర్వంగా, అసభ్య పదజాలంతో వారిని దూషించడం జరిగింది. ఇది తట్టుకోలేని రిటైర్ ఆర్మీ జవాన్ దౌలత్ ఖాన్ అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృతి చెందారు. దీనికి కారణమైన వారిని వెంటనే శిక్షించి మరియు వారి కుటుంబానికి ఆయన ఒక్కరే ఆధారం వారికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. కావున ఆయన కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం మరియు ఆ ఇంటికి రావాల్సిన డాక్యుమెంట్లను వెంటనే వారికి అందించవలసిందిగా ఎస్ డి పి ఐ పార్టీ తరపున మేము ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన వారు నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఎజాస్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ మజీద్ నాయకులు అక్తరు హుస్సేన్ అబ్దుల్ జలీల్ గారు, సులేమాన్, హుస్సేన్ భాష, ఖాజా హుస్సేన్ వసీం మరియు ఆరో వార్డు నాయకులు.







# ఎన్ఎండి ఫిరోజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ముద్దం నాగ నవీన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:
నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముద్దం నాగ నవీన్ ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఫిరోజ్ సహాయ సహకారాలు వల్ల ఈ పోస్ట్ నాకు రావడం జరిగిందని వారి ఆదరాభిమానాలు నాపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని వారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు.



# బకాయిలు విడుదల పై హర్షం వ్యక్తం చేసిన ఏపీజీఈఏ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:
గత ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించడం పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వైద్య ఖర్చుల బిల్లులు, సరెండర్ లీవ్ బిల్లులు రిటైర్డ్ అయిన వారికి రాలసిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్ మొత్తము చెల్లించడం పై ముఖ్య మంత్రి తీసుకొన్న నిర్ణయం హర్షించదగ్గ విషయం అని జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప స్థానిక కార్యాలయంలో ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఉద్యోగుల అవసరాల నిమిత్తం పెట్టుకొన్న జి.పి.ఎఫ్, ఎపి.జి.యల్.ఐ. రుణాలు అదేవిధంగా ఫైనల్ మొత్తాలను కూడా చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని పూడ్చుడానికి వెంటనే ఐఆర్ ను మంజూరు చేసి పిఆర్ సి కమిషన్ నియమించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యస్.తిరుపాలయ్యా, సహా అధ్యక్షులు శ్రీహరి, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఫక్రుద్దిన్, సునీల్ కుమార్, సిటీ అధ్యక్షులు సత్యం, ఉపాధ్యక్షులు యేసు రత్నం మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




# నిరుపేద కుటుంబాలకు సాయం అందించడమే నిజమైన సంక్రాంతి.

ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 12:
నిరుపేద కుటుంబాలకు సాయం అందించడమే నిజమైన సంక్రాతి అని, ప్రతి పేద కుటుంబం పండుగను సంతోషంగా జరుపుకోవాలని స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. సంక్రాతి పండుగని పురస్కరించుకొని దాతల సహకారంతో సంస్థ సభ్యులు డోన్ పట్టణంలో గుర్తించిన కొన్ని నిరుపేద కుటుంబాలకు పదిహేను రకాల పండుగ సరుకులతో కూడిన సంక్రాతి కిట్లను అందించారు. కిట్లను అందుకున్న నిరుపేద కుటుంబాల వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పండుగ సరుకులకు సహకారం అందించిన దాతలకు, స్ఫూర్తి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంక్రాతి కిట్లకు సహకారం అందించిన ప్రతి దాతకు స్ఫూర్తి సభ్యులు పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు చంద్ర, భాస్కర్, నారాయణ స్వామి, మోహన్ రెడ్డి, లలిత హెూటల్ శివ, మారెళ్ల వాసు, రామాంజినేయులు, మునీంద్ర, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

